నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

ఆదివారం 17 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 17, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES



న్యూ బోయిన్‌పల్లిలోని దర్గా హజ్రత్ సయ్యద్ మిస్కీన్ షా ఆటో స్టాండ్‌లో ఖాళీ ఆటోలతో డ్రైవర్లు

## బతికేదెట్లా?

మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో తగ్గిన గిరాకీ

కుటుంబ పోషణ భారమవుతున్నదని ఆటోడ్రైవర్ల నిరసన

4




బహదూర్‌పుర పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పారామెడికల్ విద్యార్థినులు



# డ్రగ్స్‌పై నజర్

## నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఫోకస్

- డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై ఉక్కుపాదం
- మత్తు పదార్థాల నివారణకు రంగంలోకి షాడో బృందాలు
- సైబరాబాద్ పరిధిలో రెండు రోజుల్లోనే 500 కిలోల గంజాయి పట్టివేత
- సివిల్ తగాదాల్లో తలదూరిస్తే శాఖాపరమైన చర్యలు
- సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

**నూతన సంవత్సర వేడుకలపై** పోలీసులు ఫోకస్ పెట్టారు. ట్రై పోలీసు కమిషనరేట్ పరిధిలో నూతన పోలీసు కమిషనర్లుగా బాధ్యతలు తీసుకున్న సీపీలు నగరంలో డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించారు. తొలి సమీక్షా సమావేశాల్లో కూడా ఇదే అంశాలపై ఎక్కువగా నజర్ పెట్టారు. మత్తు పదార్థాల నివారణకు షాడో బృందాలను కూడా రంగంలోకి దించారు. ఈ బృందాల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు గంజాయి సరఫరాదారులపై దాడులు జరిపి పెద్ద ఎత్తున గంజాయిని పట్టుకుని, నిందితులను కటకటాల్లోకి నెట్టగలుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గడిచిన రెండు రోజుల్లోనే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1.6 కోట్ల విలువైన 500కిలోల గంజాయిని పట్టుకుని 6మంది నిందితులను అరెస్టు చేశారు. ఇందులో ఒడిశా నుంచి ధూల్‌పేటకు100కిలోల గంజాయిని తరలిస్తున్న కేసులో ఇద్దరు నిందితులను, ఒడిశా నుంచి మహారాష్ట్రకు 400కిలోల గంజాయిని తరలిస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఇక రాచకొండ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సుధీర్‌బాబు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా అవసర మైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**- సిటీబ్యూరో, డిసెంబరు 16 (నమస్తే తెలంగాణ)**

లోపలి పేజీల్లో..

5
బడంగ్‌పేట మేయర్ సీటుకు ఎసరు?
అవిశ్వాసం వైపు కార్పొరేటర్ల అడుగులు



## అందాల చందమామ

కూకట్‌పల్లిలో కథానాయిక కాజల్ అగర్వాల్ సందడి చేసింది. ఈ సందర్భంగా కాజల్‌తో ఫొటోలు దిగేందుకు అభిమానులు పోటీపడ్డారు.

- మియాపూర్, డిసెంబరు 16

## నవ్వుల్.. నవ్వుల్...

మాదాపూర్ శిల్పారామంలో జరుగుతున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్స్‌మేళా 2023లో భాగంగా సందర్శకులను అలరిస్తున్న కర్ణాటక రాష్ట్ర జానపద కళారూపాలు




జంక్షన్ అభివృద్ధి పనులను

## త్వరితగతిన పూర్తి చేయాలి

బల్దియా కమిషనర్ రొనాల్డ్ రాస్

4